
కరకగూడెం: కుర్నవల్లి పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


కరకగూడెం: గొల్లగూడెం పోలింగ్ బూత్ వద్ద ఓటర్లు


చర్ల: తొలిసారిగా ఓటు వేసిన యువ ఓటర్లు


పినపాక: బయ్యారం పోలింగ్ స్టేషన్ వద్ద బారులు తీరిన ఓటర్లు

# పోలింగ్ ప్రశాంతం

బూర్గంపహాడ్/సారపాక, నవంబర్ 30: పినపాక నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. తొలి రెండు గంటల్లో 8.57 శాతం పోలింగ్ నమోదైంది. అక్కడి నుంచి పోలింగ్ ఊపందుకుంది. 11.00 గంటలకు 18.3 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 37 శాతం, 3.00 గంటలకు 63 శాతం, సాయంత్రం 5.00 గంటల వరకు 65.02 శాతం పోలింగ్ నమోదైంది. ఏజెన్సీ నియోజకవర్గమైన పినపాకలో పోలింగ్ సాయంత్రం 4.00 గంటలకే ముగిసింది. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. దీంతో రాత్రి 7.30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మొదటిసారి ఓటు వేసిన యువతలో ఉత్సాహం కనిపించింది. బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ వినీత్ పరిశీలించారు. నియోజకవర్గంలో మూడు దివ్యాంగ ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

కరకగూడెం, నవంబర్ 30: మండలవ్యాప్తంగా 14 కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 80 శాతం పోలింగ్ నమోదైంది.

మణుగూరు టౌన్, నవంబర్ 30: మండలంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి/ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ దంపతులు మణుగూరులోని జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ కేంద్రంలో ఓటు వేశారు.

పినపాక, నవంబర్ 30: మండలంలోని 38 కేంద్రాల్లో 65.02 శాతం పోలింగ్ నమోదైంది.

ఆళ్ళపల్లి, నవంబర్ 30: మండలంలో 89.57 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 8,681 మంది ఓటర్లకుగాను 7,776 మంది ఓటు వేశారు.

గుండాల, నవంబర్ 30: మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన గుండాల మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 12,656 మంది ఓటర్లకుగాను 11,277 మంది (89.10 శాతం) ఓటు వేశారు.

## భద్రాచలంలో 63 శాతం పోలింగ్

భద్రాచలం, నవంబర్ 30: భద్రాచలం నియోజకవర్గంలో 63 శాతం పోలింగ్ నమోదైంది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏఎస్పీ పరితోశ్ పంకజ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటైంది.


చర్ల: ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



భద్రాచలం: యువ ఆదర్శ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు


ఆళ్ళపల్లి: పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు


గుండాల: ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు


బూర్గంపాడు: నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో బారులు తీరిన ఓటర్లు


పినపాక: పోలింగ్ స్టేషన్ వద్ద బారులు తీరిన ఓటర్లు



దుమ్ముగూడెం: బారులు తీరిన ఓటర్లు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616